క్లుప్తంగా

కార్మికులకు పెరిగిన జీతాలు అందజేత



వేల్పూర్: పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన జీతాలను సర్పంచ్ తీగెల రాధామోహన్, ఉప సర్పంచ్ పిట్లసత్యం, కార్యదర్శి వినోద్‌కుమార్ శనివారం అందజేశారు. పెరిగిన వేతనంతో కలిసి వారికి రూ.9,500 అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రెంజల్: రెంజల్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దనుంజయ్, తిరుపతి రాము, ఆసాని వేణు, అగ్గు నారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టు ప్రాంగణంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాజేశ్వరి డివిజన్‌లోని సీఐ, ఎస్సైలకు శనివారం నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. చార్జిషీట్‌లో జరుగుతున్న లోపాలు దాని నివారణపై పలు సూచనలు చేశారు. ఈనెల 10న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కేసులను రాజీ చేసుకోవాలని వివరించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హవరి రమేష్, ఆర్మూర్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వీరిలో 25 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. దీంతో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పిప్పెర గణేష్, ఉప సర్పంచ్ జక్కు గంగాధర్ పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులు అతిగా వాడొద్దు



దొంకేశ్వర్(ఆర్మూర్): రసాయనిక ఎరువులను అతిగా వినియోగిస్తే నేలతో పాటు మానవాళికి కూడా ముప్పు ఏర్పడుతుందని ఆదర్శ రైతు నాగుల చిన్న గంగారాం (చిన్ని కృష్ణుడు) తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నూత్‌పల్లి రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నికృష్ణుడిని రైతులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగవర్ధన్, సర్పంచ్ రవి, ఏఈవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలకు చేయూత

దొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నికాల్‌పూర్‌లో బాధిత పేద కుటుంబాలకు రాకేశ్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గుండెపోటుతో గాండ్ల రవి, పాము కాటుతో నరేందర్‌లు ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. అలాగే పక్షవాతంతో బాధపడుతున్న మేధారి సంతోష్‌కు రూ.10వేలు ఇచ్చి వైద్య సహాయం కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు.

చదువు కోసం సహాయం



బోధన్ రూరల్ : సాలురా మండలం హున్స గ్రామానికి చెందిన ఎర్రం హారిష్మా చదువు కోసం తూము శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ సహాయం అందించింది. పుట్టుకతో కంటి సమస్యతో బాధపడుతున్న హారిష్మాకు ఆస్పత్రుల్లో చికిత్స అందించారు. అయినా 80 శాతం వరకు కంటి చూపు తగ్గిపోయింది. విషయం తెలుసుకున్న తూము శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తూము శరత్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పద్మ హారిష్మా కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్ఈడీ టీవీ, స్టడీ టేబుల్, కుర్చీ అందించారు.

విత్తన టెస్టింగ్ సెంటర్‌తో ప్రయోజనం

మోర్తాడ్: వేల్పూర్ శివారులో విత్తన టెస్టింగ్ సెంటర్ నిర్మాణం తెలంగాణ ప్రభుత్వంలోనే సాధ్యమైందని విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ దొన్కల్ సంజీవరెడ్డి అన్నారు. మోర్తాడ్‌లో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ విత్తన టెస్టింగ్ సెంటర్ అందుబాటులోకి వస్తే ఎంతో ప్రయోజనం అన్నారు. ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు బద్దం రవి, సర్పంచ్ భోగ ధరణి, వ్యవసాయాధికారి లావణ్య, ఏఈవో శ్రీలత పాల్గొన్నారు.

ఉత్సాహంగా రైతు దినోత్సవం



దొంకేశ్వర్‌లో ఎడ్ల బండిపై తహసీల్దార్ రవీందర్



మాక్లూర్‌లో ట్రాక్టర్‌ను నడుపుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలుచోట్ల ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



ముప్కాల్‌లో ర్యాలీగా వెళ్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



రెంజర్లలో ట్రాక్టర్ల ర్యాలీ..



దొంకేశ్వర్‌లో ఉత్తమ రైతు శివన్నకు సన్మానం



వేల్పూర్‌లో మాట్లాడుతున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి



సాటాపూర్ గ్రామంలో ర్యాలీగా వెళ్తున్న నాయకులు

రైతు శ్రేయస్సే లక్ష్యంగా పథకాలు

- బీఆర్ఎస్‌కు రైతులు అండగా ఉండాలని ఎమ్మెల్యే షకీల్ విజ్ఞప్తి

బోధన్‌రూరల్: రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందనే నమ్మకంతో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుల శ్రేయస్సే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు అందిస్తున్నారని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం వేడుకలు బోధన్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు రైతులు, స్థానిక నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతుబంధు పథకం కింద 54,232మంది రైతులకు రూ.468.65 కోట్లు, సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ. 51.50 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు వెల్లడించారు. మద్దతు ధరకు ధాన్యం, ఇతర పంటలు కొనుగోలు చేశామన్నారు. రైతులను ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా వుండాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు ఏం చేశారో చెప్పాలని, కేంద్రం నుంచి ఎంత నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. పనులు చేయడం చేతకని రాజకీయ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే సరైన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, జెడ్పీటీసీ లక్ష్మీ, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్లు శరత్, గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయి, వైస్ చైర్మన్ ఎండీ షకీల్, ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ వరప్రసాద్, ఏవో సంతోష్ పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో..



ఎమ్మెల్యే షకీల్‌ను గజమాలతో సన్మానిస్తున్న రైతులు

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

ఇంటింట అధ్యాపకుల ప్రచారం

మోర్తాడ్(బాల్కొండ): మా కళాశాలలో చేరితే అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, స్కాలర్‌షిపులు, పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇలా ఎన్నో రకాల అంశాలపై ప్రచారం నిర్వహిస్తూ ప్రైవేటు డిగ్రీ, జూనియర్ కళాశాలలకు గట్టి పోటీనిస్తున్నారు ప్రభుత్వ కాలేజీల అధ్యాపకులు. 2023–24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల సంఖ్యను పెంచుకోవడానికి డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకుల బృందాలు గ్రామాల బాట పట్టాయి. డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి దోస్త్ ఆప్షన్‌సే ఉన్నా మొదటి ప్రాధాన్యతగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరును నమోదు చేసేలా అధ్యాపకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే ఉచితంగానే దోస్త్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ నమోదును నిర్వహిస్తున్నారు. జిల్లాలో మోర్తాడ్, భీమ్‌గల్, ధర్పల్లి, ఆర్మూర్, బోధన్, నిజామాబాద్‌లలో డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. నిజామాబాద్, బోధన్ మినహాయించి ఇతర డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు అడ్మిషన్ల సంఖ్య పెంచుకోవడానికి విశేషమైన కృషి నిర్వహిస్తున్నారు. అలాగే జిల్లాలో 15 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రతి కళాశాలలో అన్ని సీట్లు భర్తీ అయ్యేలా విద్యార్థులను చేర్చుకోవడానికి అధ్యాపకులు విద్యార్థులకు తల్లితండ్రులకు అవగాహన కలిగిస్తున్నారు. కాంట్రాక్టు డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడంతో వారు రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లోనూ అడ్మిషన్ల కోసం అధ్యాపకులు ఇంటింట ప్రచారం నిర్వహిస్తుండటం విశేషం.



ఏర్గట్లలో ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



చిట్టాపూర్‌లో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



పచ్చలనడ్కుడలో బడిబాట కరపత్రాల ఆవిష్కరణ



దూపల్లిలో ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: బడిఈడు పిల్లలను అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఉప సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ వై రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ మహిపాల్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ఐదేళ్లు పూర్తయిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని బాల్కొండ ఎంఈవో రాజేశ్వర్ సూచించారు. రెంజల్ మండలం దూపల్లిలో హెచ్ఎం వెంకటలక్ష్మి, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయరెడ్డి ప్రచారం నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని మాక్లూర్, మదన్‌పల్లిలో ఎంఈవో రాజగంగారెడ్డి, సర్పంచ్‌లు ఏనుగట్టి శెంకరగౌడ్, అశోక్‌రావు, ఎంపీటీసీ వెంకటేష్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు గంగారెడ్డి, నల్లరమేశ్,లింబారెడ్డి, గుడాల గంగాధర్, సొడ రమేశ్, సతీష్‌కుమార్, గోపు మహేశ్, హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోవింద్‌పేట్‌లో..



మదన్‌పల్లిలో..

గోదాముల నిర్మాణంలో మొదటి స్థానం



ఆలూర్‌లో గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ధాన్యం నిలువ చేసే గోదాముల నిర్మాణంలో దేశంలో కెల్లా తెలంగాణ మొదటి స్థానంలో ఉందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆలూర్ మండల కేంద్రంలో రూ.33 లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు తెలంగాణలో 39 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఉండేవని తెలంగాణ ఏర్పడిన తర్వాత కోటి 20 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గోదాముల్లో ధాన్యం నిలువ సామర్థ్యం పెంచడానికి మార్కెటింగ్ శాఖ ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం భోజా రెడ్డి, బీఆర్ఎస్ ఆర్మూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మర్కంటి మల్లేష్, వీడీసీ అధ్యక్షుడు బార్ల గణపతి పాల్గొన్నారు.

సైకిల్ తొక్కితే అనారోగ్యానికి దూరం

ఆర్మూర్‌టౌన్: రోజూ సైకిల్ తొక్కితే అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఆర్మూర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్‌తో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల బరువు పెరగకుండా నిరోధించడమే కాకుండా బీపీ, షుగర్ కంట్రోల్‌లో ఉంటుందన్నారు. మామిడిపల్లిలోని అర్బన్ పార్కులో 50 సైకిళ్లు అందుబాటులో ఉంటాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ముత్యంరెడ్డి, రుద్ర, రాజేష్, సాయి,శేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంబరాలకు సన్నాహాలు

మోర్తాడ్(బాల్కొండ): దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ సంస్థ విజయోత్సవ సమావేశాలను నిర్వహించేందుకు ఎన్‌పీడీసీఎల్ సంస్థ సన్నాహాలు చేస్తోంది. నియోజకవర్గానికి ఒక్కో చోట విజయోత్సవ సంబరాలను నిర్వహించడానికి వేదికలను విద్యుత్ అధికారులు ఎంపిక చేశారు. సోమవారం జిల్లాలోని ఐదు చోట్ల ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. బాల్కొండ నియోజకవర్గానికి సంబంధించి మోర్తాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని లలితా గార్డెన్స్‌లో, ఆర్మూర్ నియోజకవర్గం సమావేశం క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో, రూరల్ నియోజకవర్గం సమావేశంను డిచ్‌పల్లిలో, నిజామాబాద్ అర్బన్‌కు సంబంధించి విద్యుత్ సమావేశ మందిరంలో, బోధన్ నియోజకవర్గం సమావేశంను స్థానికంగానే నిర్వహించనున్నారు. విజయోత్సవ సంబరాల్లో ఉచిత విద్యుత్‌ను అందుకుంటున్న రైతులు, ఎస్సీ, ఎస్టీలు, వడ్రంగి, నాయిబ్రాహ్మణ, రజక వినియోగదారులతో మాట్లాడించనున్నారు. విద్యుత్ విజయోత్సవ సంబరాల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు మోర్తాడ్, భీమ్‌గల్ సబ్‌డివిజన్ల ఏడీఈ వినోద్ తెలిపారు.



బస్సాపూర్‌లో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధికారులు

సమాచారం..

10న కవి సమ్మేళనం

భీమ్‌గల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవదాయ ధర్మదాయ శాఖ బాసర ఆధ్వర్యంలో 10న బాసర సరస్వతి ఆలయ ప్రాంగాణంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు అఖిల భారత రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక అంశంపై కవి సమ్మేళనం ఉంటుందని, ఆసక్తి ఉన్న కవులు, కవయిత్రులు 9948375895 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

బోధన్: నేర విచారణ సంబంధిత చట్టాలు, వివిధ సెక్షన్ల పై క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు ఏపీపీలు చిదిరాల రాణి, డాక్టర్ సమ్మయ్యలు సూచించారు. శనివారం స్థానిక కోర్టులో డివిజన్ స్థాయి పోలీస్ శాఖ అధికారులకు చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్స్, పంచనామా, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ సంబంధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ప్రేమ్‌కుమార్, జానరెడ్డి, ఎస్సైలు నరేష్, అనిల్‌రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, రవీందర్, ఏఎస్సై ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ఏపీపీలు చిదిరాల రాణి, డాక్టర్ సమ్మయ్య, హాజరైన పోలీసు అధికారులు

పట్టణ బీసీ యూత్ అధ్యక్షుడిగా నియామకం



పెర్కిట్(ఆర్మూర్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్మూర పట్టణ అధ్యక్షునిగా కొటార్మూర్‌కు చెందిన ఎనుగంటి వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని కొటార్మూర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్ ఈ మేరకు వెంకటేష్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. బీసీ రాష్ట్ర మహిళ కార్యదర్శి అరుణ జ్యోతి, రాష్ట్ర అధికార ప్రతినిధి గంట జ్యోతి, జిల్లా కోశాధికారి రాంగిరి నర్సయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు గుడాల అరుణ్ కుమార్, మంచిర్యాల ప్రభాకర్, వీణ గౌడ్, సంతోష్ గౌడ్, పుష్పలత, సరిత, వెంకటేష్ గౌడ్, వీరేష్ పాల్గొన్నారు.

రైతులకు ఏమి మేలు చేశారు?



ఆర్మూర్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులలకు ఏమి ప్రయోజనం కల్పించి రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆర్మూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, ఉచిత ఎరువులు ఇవ్వలేదని, ధరణితో రైతులకు కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు. నాయకులు కొల వెంకటేష్, మీర్ మాజీద్, రవికాంత్‌రెడ్డి, మందుల పోశెట్టి, శంకర్, హబీబ్, మీసాల రవి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏసీపీ కిరణ్‌కుమార్, తదితరులు

ధ్యానం వల్ల ఏకాగ్రత

బోధన్‌టౌన్: జీవితంలో మహిళలు అనేక ఒత్తిడిలకు లోనవుతూ సహనం కోల్పోకుండా ఉంటారని దీని కోసం మహిళలకు శ్వాసమీద ధ్యాస అవసరం అని ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని శక్కర్‌నగర్ రామాలయంలో బోధన్ పిరమిడ్ స్పిచువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో అహింసా సద్భావన ర్యాలీని నిర్వహించారు. అనంతరం మహిళలకు ధ్యాసపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కుటుంబాన్ని నడిపించడంలో అనేక వొడిదొడులకులకు, ఒత్తిడిలను ఎదుర్కొంటూ జవాబు దారి తనంగా ఉంటున్న మహిళలకు ధ్యాస అవసరం అవసరం అన్నారు. ధ్యాస వల్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తల్వార్ రమేష్, జిల్లా చైర్మన్ గంగారెడ్డి, హన్మంత్ రావ్ పటేల్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుకు మోక్షం



సాక్షి ఎఫెక్ట్..

దొంకేశ్వర్(ఆర్మూర్): దొంకేశ్వర్ మండలంలోని మారంపల్లి–నూత్‌పల్లి బైపాస్ రోడ్డుకు మోక్షం కలిగింది. బీటీ రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయమై గత నెల 5న 'నిధులు మంజూరైనా' అనే శీర్షికన సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. వార్తకు స్పందించిన పంచాయతీరాజ్ ఏఈ బాలాజీ స్పందించి రూ.1.08 కోట్లతో 3.4 కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు పనులను పూర్తి చేశారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 –	ఫాస్ట్ ఎక్స్–3డీ (తెలుగు) 1.00 చక్రవ్యూహం - 4.00 అహింస - 6.30 బిచ్చగాడు 2 - 9.55
స్క్రీన్-2 –	బిచ్చగాడు(2) - 12.20 మేమ్‌ఫేమస్–3.35, పరేషాన్- 6.45 2018 - 9.40
స్క్రీన్-3 –	అహింస- 12.35 ; 2018 - 4.00 నేను స్టూడెంట్ సర్ - 7.10, 10.00
స్క్రీన్-4 –	మేమ్‌ఫేమస్ - 12.25 స్పైడర్‌మాన్ అక్రాస్ (తె) - 3.35, 9.45 ; (ఇంగ్లిష్) - 6.40